

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు'

తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | శనివారం 07 నవంబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 45 | పేజీలు : 04, వెల రూ.2

రాజ్యాంగానికి రక్షణ ఎక్కడ?: కాకాణి సంచలన ఆరోపణలు



- ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు తీవ్ర విమర్శలకు దారితీశాయి.
- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అధికార కూటమి అరాచకాలకు పాల్పడిందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అధికార కూటమి అరాచకాలకు పాల్పడిందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మిగతా 2లో

- ఆరోజు గండి కొట్టకపోతే హైదరాబాద్ మునిగిపోయేది.. తుపాన్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు!
- రైతులకు అండగా ఉంటాం.. పంటల బీమాపై సీఎం చంద్రబాబు కీలక హామీ!
- తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు బాపట్ల చేరుకున్న సీఎం
- ఏరియల్ సర్వే ద్వారా మరోసారి నష్టాన్ని అంచనా వేసిన చంద్రబాబు
- జిల్లెలమూడి వద్ద డ్రెయిన్ల నష్టంపై అధికారులతో సమీక్ష
- రేటూరులో రైతులతో మాట్లాడి, మునిగిన పంటలను పరిశీలించనున్న సీఎం
- హైదరాబాద్ వరదల నాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే..

రైతులతో ముఖాముఖి

తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం.. అధైర్యపడొద్దు



అమరావతి: హైదరాబాద్ వరదల నాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో హైదరాబాద్‌లో 15 నుంచి 20 సెంటీమీటర్ల వర్షం కురిసినప్పుడే పెను ప్రమాదం ముంచుకొచ్చిందని, ఆ సమయంలో హుస్సేన్ సాగర్‌కు గండి (బ్రీచ్) కొట్టకపోయుంటే సగం హైదరాబాద్ నగరమే మిగతా 2లో

పదే పదే అవమానించడంతోనే వైసీపీ నుంచి బయటకు వచ్చా



- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- జగన్‌ను తానుగా వదలివెళ్లలేదని, ఆ పార్టీ నుంచి తనను బయటకు గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను తానుగా వదలివెళ్లలేదని, ఆ పార్టీ నుంచి తనను బయటకు గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తాడేపల్లిలో మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగా పొమ్మనకుండా పొగబెట్టి, పదే పదే అవమానించడం వల్లే తాను బయటకు మిగతా 2లో

ఈ నిర్ణయం వెనుక కుట్ర ఉంది

- ఓటరు కార్డుతో సంక్షేమ పథకాల లింక్!
- కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డును తప్పనిసరి చేయాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.



కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డును తప్పనిసరి చేయాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ అగ్రనేత, మిగతా 2లో

అమెరికాకు 7 షరతులతో ఇరాన్ ప్రతిపాదన!

- అమెరికాకు అణు ప్రతిపాదనను పంపిన ఇరాన్
- చర్చలకు ముందు ఏడు షరతులను పూర్తి చేయాలని స్పష్టీకరణ
- ఖతార్ ద్వారా ఈ ప్రతిపాదనను పంపినట్లు 'రాయిటర్స్' వెల్లడి
- ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం తర్వాత దౌత్య ప్రయత్నాలు



అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ, ఇరాన్ దౌత్యపరంగా ఒక కీలక ముందడుగు వేసింది. ఖతార్ మధ్యవర్తిత్వంతో అమెరికాకు మిగతా 2లో

డిసెంబర్‌లో స్వదేశానికి!

- బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా వెల్లడి
- ఏది ఏమైనప్పటికీ డిసెంబర్‌లో స్వదేశానికి రావడం ఖాయమని బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా పునరుద్ఘాటించారు.
- 2024లో జరిగిన నిరసనలతో షేక్ హసీనా స్వదేశాన్ని వీడి భారత్ చేరారు.



ఢాకా: ఏది ఏమైనప్పటికీ డిసెంబర్‌లో స్వదేశానికి రావడం ఖాయమని బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా పునరుద్ఘాటించారు. 2024లో జరిగిన నిరసనలతో మిగతా 2లో

సదాశివపేట జాబ్ మేళాలో 191 మందికి ఉద్యోగాలు!



- సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళాను ఘనంగా నిర్వహించారు.
- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు.
- సుమారు 22 ప్రముఖ కంపెనీలు పాల్గొన్న ఈ మేళాకు 420 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా, వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 191 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. సుమారు 22 ప్రముఖ కంపెనీలు పాల్గొన్న మిగతా 2లో

- రూ.4,193 కోట్లతో పునరుద్ధరణ అంచనాలు
- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- మేడిగడ్డ నీళ్ల ఎత్తిపోతల అంశంపై మంత్రులకు సీఎం ఆదేశం
- డిసెంబర్‌లోగా బరాజ్‌ల పునరుద్ధరణ పనులు ప్రారంభించాలన్న రేవంత్‌రెడ్డి
- దిగువ గోదావరి జలాల వినియోగాన్ని పెంచినట్టు వెల్లడి
- మేడిగడ్డ బరాజ్ వద్ద నీళ్లున్నా వాటిని ఎత్తిపోయడం లేదనే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.
- కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను సురక్షితంగా వినియోగంలోకి తీసుకువచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రులు, నీటిపారుదల శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.
- మేడిగడ్డ బరాజ్ వద్ద ఉన్న నీటిని ప్రస్తుత పరిస్థితుల్లో లిఫ్ట్ చేయడం సాంకేతికంగా సాధ్యం కాదని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

నిర్మాణ లోపాలున్న అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల గేట్లను


తెరిచే ఉంచాలి

దేవాదుల, సీతారామతో భారీగా ఎత్తిపోతలు



మేడిగడ్డ బరాజ్ వద్ద నీళ్లున్నా వాటిని ఎత్తిపోయడం లేదనే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను సురక్షితంగా వినియోగంలోకి తీసుకువచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రులు, నీటిపారుదల శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మేడిగడ్డ బరాజ్ వద్ద ఉన్న నీటిని ప్రస్తుత పరిస్థితుల్లో లిఫ్ట్ చేయడం సాంకేతికంగా సాధ్యం కాదని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్ల ఎల్లంపల్లికి చేరాలంటే మార్గమధ్యంలో ఉన్న అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల గేట్లను మూసివేయాల్సి ఉంటుందని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిర్మాణ లోపాలున్న మిగతా 2లో

నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి .



- విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని బీజేపీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.
- రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో నారా లోకేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని బీజేపీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం మిగతా 2లో

గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరం చేయండి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

- బోటు ప్రమాదంలో తమిళ జాలర్ల మృతి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం
- మురసు తుపాను అలజడిలో తమిళనాడుకు చెందిన మత్స్యకారుల బోటు సముద్రంలో మునిగి ఏడుగురు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విచారం వ్యక్తం చేశారు.
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మురసు తుపాను అలజడిలో తమిళనాడుకు చెందిన మత్స్యకారుల బోటు సముద్రంలో మునిగి ఏడుగురు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మిగతా 2లో

మా డిమాండ్‌కు తలొగ్గే ఎస్టీలకు ప్రత్యేక కమిషన్



60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు.. ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే: రేవంత్ సర్కార్‌పై హరీశ్ ఫైర్

కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న హరీశ్‌రావు

పరిస్థితిని 'రేవంత్ వృష్టిగా అభివర్ణన

దేవాదుల నుంచి 18 టీఎంసీలే ఎత్తిపోశారని ఆరోపణ

తెలంగాణ రక్షణ సేన డిమాండుకు తలొగ్గే ప్రభుత్వం ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చిందని మిగతా 2లో

మంటగలిసిన ఏపీ ప్రతిష్ఠ.. సౌత్ బిహార్‌తో పోల్చే దుస్థితి

ఏం చేశాడని చంద్రబాబుకు ఓటేస్తారు?

- ఆరోగ్యశ్రీకి కష్టాలు.. ఆస్పత్రుల్లో మందుల కొరత
- ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణ.. మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్ల అమ్మకానికి సిద్ధం
- స్కామ్‌లకు అడ్డూ అదుపూ లేదు.. రాజధాని, లేటరైట్, ఇసుక, మట్టి, భూముల్లో అవినీతి
- మాఫియాల రాజ్యం.. లిక్కర్, గంజాయి ఉధృతం.. క్షీణించిన శాంతిభద్రతలు



"సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవన్ లేదు. మేనిఫెస్టోలో ఇచ్చిన 143 హామీలకు మంగళం. మూడేళ్లలో అన్ని వర్గాలనూ మోసం చేసిన చంద్రబాబుకు ప్రజలు ఎందుకు ఓటేస్తారు? ఏం చేశాడని ఓటేస్తారు?" మిగతా 2లో

ఈ నిర్ణయం వెనుక కుట్ర ఉంది

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం వెనుక కుట్ర ఉందని, ప్రజల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్) ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. సంక్షేమ పథకాల కింద ఆర్థిక ప్రయోజనాలు, నగదు చెల్లింపులు పొందాలంటే ఆధార్‌కు బదులుగా ఓటరు గుర్తింపు కార్డు నంబర్‌తో పాటు బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి.ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఓటరు ఐడీని ఆధార్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం మోదీ ప్రభుత్వ అధికారిక విధానమేనా అని నిలదీశారు. గత కొద్ది రోజులుగా కేంద్ర మంత్రి రెండుసార్లు ఈ విషయాన్ని ప్రస్తావించారని ఆయన పేర్కొన్నారు.ఆధార్ కార్డు ఉద్దేశం ప్రజలకు సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు అందించడమేనని జైరాం రమేశ్ గుర్తుచేశారు.

అమెరికాకు 7 షరతులతో ఇరాన్ ప్రతిపాదన!

ఒక అణు ప్రతిపాదనను పంపింది. అయితే, చర్చలు ప్రారంభించాలంటే ముందుగా తమ ఏడు షరతులను వాషింగ్టన్ నెరవేర్చాలని ఇరాన్ స్పష్టం చేసింది. ఇరాన్‌ను 'నాశనం చేస్తామని' అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.'రాయిటర్స్' వార్తా సంస్థ కథనం ప్రకారం.. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక సీనియర్ ఇరాన్ అధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇరాన్ పంపిన ప్రతిపాదనను అమెరికా పరిశీలిస్తోందని, అయితే ప్రతిపాదనలోని వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. అంతకుముందు ఇరాన్ భద్రతా అధికారి మొహసెన్ రెజాయీ మాట్లాడుతూ.. "మేం అమెరికా ముందు ఏడు షరతులు ఉంచాం. అవి నెరవేర్చే వరకు హర్ముజ్ జలసంధిని తెరవబోం, చర్చలు కూడా జరపం" అని స్పష్టం చేశారు.ఇరాన్ అధికారికంగా తమ షరతుల జాబితాను ప్రకటించనప్పటికీ, మీడియా కథనాల ప్రకారం ఈ డిమాండ్లలో పలు కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. లెబనాన్ సహా తమపై అన్ని రకాల శత్రుత్వాలను అమెరికా నిలిపివేయడం, ఇరాన్ ఓడరేవులపై విధించిన నావికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడం, అన్ని ఆర్థిక ఆంక్షలను తొలగించడం, స్తంభింపజేసిన తమ ఆస్తులను విడుదల చేయడం, పశ్చిమాసియా ప్రాంతంలో అమెరికా సైనిక ఉనికిని తగ్గించడం, యుద్ధ నష్టాలకు పరిహారం చెల్లించడం, తమ భూభాగంపై దాడులను ఆపడం వంటివి ఈ షరతులలో ఉన్నట్లు సమాచారం. అయితే, ఎలాంటి చర్చలు మొదలైనా అందులో అణు అంశాలే ప్రధానంగా ఉండాలని వాషింగ్టన్ పట్టుబడుతోంది.

డిసెంబర్‌లో స్వదేశానికి!

షేక్ హసీనా స్వదేశాన్ని వీడి భారత్ చేరారు. అప్పటి నుంచి భారత్‌లోనే ఉంటున్నారు. తన ప్రభుత్వ హయాంలో నిరసనకారులపై జరిగిన అణచివేతలకుగాను ఆమె మరణశిక్షను ఎదుర్కొంటున్నారు. ట్రిబ్యునల్ తనకు మరణ శిక్ష విధించడాన్ని తిరస్కరించడంతోపాటు విచారణ చట్టబద్ధతను సైతం హసీనా సవాల్ చేస్తున్నారు. డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి రానున్నట్లు ఆమె ఆగస్టులోనే ప్రకటించారు. వచ్చే నెలలో భారత్‌లో ప్రవాసం వీడి బంగ్లాదేశ్‌కు తిరిగి రావడానికి కట్టుబడి ఉన్నానని 'అసోసియేటెడ్ ప్రెస్'తాజాగా ఈ మెయిల్ ద్వారా అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. 'నేను మరణించాల్సి ఉంటే, నా సొంత నేలపై, నా సొంత ప్రజల మధ్యే చావడానికి ఇష్టపడతా. అందుకే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తా. ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పూ లేదు'అని ఆమె కుండబద్దలు కొట్టారు. 'తిరిగి వస్తే అరెస్ట్ చేస్తారని నాకు తెలుసు. జైల్లో పెట్టవచ్చు, హింసించవచ్చు చంపనూ వచ్చు. అందుకు అవకాశముందనీ నాకు బాగా తెలుసు. కానీ, నా ప్రజలు బాధపడుతుండటాన్ని చూస్తూ నేను దూరంగా ఉండి నా జీవితాన్ని గడపలేను'అని ఆమె అన్నారు. బంగ్లాదేశ్‌కు సురక్షితంగా తిరిగి వచ్చేందుకు భారత్, అమెరికా లేదా మరే ఇతర దేశం సాయాన్నీ కోరుకోవడం లేదని ఆమె వివరించారు. సొంత దేశానికి తిరిగి వెళ్లడానికి తనకు ఎవరి ఆశీస్సులూ అవసరం లేదని స్పష్టం చేశారు. అయితే, భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు ఎలా రావాలనుకుంటున్నదీ ఆమె వెల్లడించలేదు.

సదాశివపేట జాబ్ మేళాలో 191 మందికి ఉద్యోగాలు!

ఈ మేళాకు 420 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా, వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 191 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ యువత అందుబాటు లో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కళాశాల యాజమాన్యం జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బంగ్లా భారతి కళాశాలలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా బాలికల వసతి గృహం, కంప్యూటర్ ల్యాబ్ అభివృద్ధి, ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ బాలికల హాస్టల్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల ద్వారా సహకారం అందించేలా సంబంధిత సంస్థలతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అలాగే తనవంతు సహాయంగా కళాశాలకు 10 కంప్యూటర్లు అందించడంతో పాటు, ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి సహకారం అందిస్తానని ప్రకటించారు. కళాశాల అభివృద్ధికి ఎంపీ సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బంగ్లా భారతి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటు కళాశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సిద్దులు, అధ్యాపకులు సర్వయ్య, ప్రవంతి, శకుంతల, మంజుల, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, పలువురు ప్రజలు పాల్గొన్నారు

నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి .

సాధించిన నేపథ్యంలో నారా లోకేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆూ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన సూతన పుస్తకాన్ని నారా లోకేష్ గారికి బహూమతిగా అందజేశారు.అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించారని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ఈ ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజలు కూటమి పార్టీలకు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి నేతలు కృషి చేస్తారని పేర్కొన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు రాజధాని మునిగిపోయిందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే సామాజిక మాధ్యమాల్లో చేసిన ప్రచారాన్ని మంత్రి లోకేశ్ వాస్తవాలతో ఎండగట్టారు. బంగ్లాదేశ్‌లో నీట మునిగిన ప్రాంతాల వీడియోని అమరావతిలో ప్రాంతాలంటూ వైసీపీ నేతలు ప్రచారం చేయడంపై లోకేశ్ స్పందించారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో ఫొటోలతోసహా వివరిస్తూ... 'నిజం గడపదాటే లోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుందన్న నానుడి వైసీపీ ఫేక్ ముఠాలకు వర్తిస్తుంది. తప్పుడు ప్రచారాలతో అమరావతి అభివృద్ధిని అడ్డుకోలేరు' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

రాజ్యాంగానికి రక్షణ ఎక్కడ?: కాకాణి సంచలన ఆరోపణలు

అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. ప్రజలను కాపాడాల్సిన పోలీసులతోనే పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని వారు మండిపడ్డారు.ఏపీలో పరిషత్ ఎన్నికలు జరిగిన విధానంపై, ఆ సమయంలో పోలీసులు ప్రవర్తించిన దారుణమైన తీరుపై.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండా పార్టీ శ్రేణులను నిర్బంధించారని, ప్రధాన నాయకులను హౌస్ అరెస్టులు చేయగా, కొందరు నేతలను గ్రామాల నుంచి వెళ్లగొట్టారని, ఈ పరిస్థితి చాలా దారుణమని అన్నారు. నెల్లూరు జిల్లాలో పోలీసుల సమక్షంలోనే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, గాయపడిన వారిని సైతం తరిమికొట్టారని వారు విమర్శించారు.అలాగే, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిపై పోలీసులు జులుం ప్రదర్శించారని కాకాణి ఆరోపించారు. మంత్రిగా ఉన్న ఆనం పోలింగ్ కేంద్రాల వద్దకు ఎలా వెళ్తారని వారు ప్రశ్నించారు. మంత్రులు, ఎమ్మెల్యేలే స్వయంగా వెళ్లి బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడ్డారు. అలాగే, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన చోట పోలింగ్ రద్దు చేయకపోవడంపై కలెక్టర్‌ను నిలదీస్తున్నానని కాకాణి అన్నారు.

పదే పదే అవమానించడంతోనే వైసీపీ నుంచి బయటకు వచ్చా

రావాల్సి వచ్చిందని తెలిపారు. సుమారు 70కు పైగా ఆయా ఘటనల్లో తనను అవమానించారని, ఇక భరించలేనటువంటి పరిస్థితుల్లోనే వైసీపీకి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కానీ, ఆయన తండ్రి రాజారెడ్డి కానీ తనను ఏనాడూ అవమానించలేదని విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. కేవలం జగన్ రెడ్డి పాలనలోనే, ఇతరులు చెప్పే మాటలు విని తనను అవమానించారని అన్నారు. జగన్ కూడా అప్పుడప్పుడు తనను అవమానించారని చెప్పారు. ఎవరూ ఇన్ని అవమానాలు భరించకూడదన్నారు. స్థానిక ఎన్నికల్లో గుంటూరు, ప్రకాశం, అనంతపురం సహా రాయలసీమ జిల్లాల్లో జరిగిన ఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని చెప్పుకొచ్చారు.అలాగే, నూతన పార్టీ ఏర్పాట్లపై విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈనెల 11వ తేదీన తమ పార్టీ ఆవిర్భావానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అన్నివర్గాలకు చెందిన నేతలు తమ పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. కొత్తగా తాను పెట్టబోయే పార్టీలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఉంటుందని, అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని మాటిచ్చారు. కొత్త పార్టీని పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తమ పార్టీలో మరో ఇద్దరు నేతలు చేరారని ప్రకటించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు సుమతిరెడ్డి, దళిత సంఘాల నేత బోణి గణేశ్ తమ పార్టీలో చేరారని చెప్పుకొచ్చారు.

నిర్మాణ లోపాలున్న అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల గేట్లను తెరిచే ఉంచాలి

అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల గేట్లను తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. కాగా గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని సీఎం అన్నారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ)తో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలు, నిపుణుల సూచనల ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బరాజ్‌ల భద్రతపై రాజీ పడకుండా వేగంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అనుమతులను త్వరితగతిన పొందేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. మూడు బరాజ్‌ల పునరుద్ధరణ ప్రణాళికను ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అధికారులు వివరించారు. బరాజ్‌లలోని లోపాలపై జాతీయ స్థాయి నిపుణులు, కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సంస్థలతో అవసరమైన పరిశోధనలు పూర్తి చేసినట్లు తెలిపారు. పునరుద్ధరణకు సంబంధించిన ప్రాథమిక ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని చెప్పారు. మూడు బరాజ్‌ల పునరుద్ధరణకు రూ.4,193 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.నిర్మాణ లోపాలను సరిదిద్దేందుకు అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థలే భరించేలా, అదనపు పనుల వ్యయాన్ని ప్రభు త్వం భరించేలా ప్రతిపాదించినట్లు వివరించారు. కాగా పనుల్లో జాప్యం జరగకుండా అన్ని ప్రక్రియలను సమాంతరంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి సూచించారు. పునరుద్ధరణ పనులకు తుది అనుమతులను నెలాఖరులోగా పొందేందుకు ప్రయత్నించాలని ఆదేశించారు. ఏడాది చివరిలోగా పనులు ప్రారంభించాలన్నారు. బరాజ్‌ల భద్రతకు సంబంధించిన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, నిర్మాణ సంస్థల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. దిగువ గోదావరి నీరు వృథాగా పోకుండా దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా నీటిని లిఫ్ట్ చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు సాగునీరు, తాగునీటిని అందించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ద్వారా ఏడాదికి సగటున 9.57 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, గత మూడేళ్లలో సగటున 18.13 టీఎంసీల నీటిని ఎత్తిపోసినట్లు చెప్పారు. గతంతో పోలిస్తే 89 శాతం అధికంగా గోదావరి నీటిని వాడుకున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, టన్నెల్స్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరీక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రతిష్ఠను, పారిశ్రామిక విజన్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా 'ఇన్వెస్ట్ తెలంగాణ గోబల్ సమ్మిట్-2026' ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భారత్ ఫ్యూచర్‌సిటీలో డిసెంబరు 7 నుంచి 9 వరకు 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో గురువారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళిక నవంబరు 15 నాటికి సిద్ధమవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సదస్సుకు విదేశీ ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. భద్రతకు సంబంధించివిభాగానికో భద్రతాధికారిని కేటాయించాలని సూచించారు. వేదిక వద్ద ప్రవేశం నుంచి తిరుగు ప్రయాణం వరకు ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. కాగా, గత ఏడాది నిర్వహించిన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ కంటే ఈసారి మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. గతంలో ఒక్క ఎక్స్‌పో హాల్ మాత్రమే ఉండగా.. ఈసారి ఏకంగా ఆరు భారీ ప్రదర్శనశాలలను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. మొత్తం 52 రంగాలపై 4 ప్రధాన హాళ్లలో ప్రత్యేక సమావేశాలు ఉంటాయని తెలిపారు.ఇందులో రక్షణ, ఏరోస్పేస్, రోబోటిక్స్ పరికరాలు, వైమానిక విన్యాసాలతో కూడిన రక్షా ఎక్స్ పో, గేమింగ్, యానిమేషన్ రంగాల సమాహారంగా 'ఇండియా జాయ్-2026, 136 వినూత్న ప్రదర్శనలతో స్టార్టప్ పెవిలియన్, 60 ప్రముఖ కంపెనీలతో ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్ పోలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, చేనేత, బతుకమ్మ, కాకతీయుల వైభవాన్ని చాటేలా తెలంగాణ పెవిలియన్, పర్యాటకరంగ ఆకర్షణలు, నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు విద్యావికాసాన్ని ప్రతిబింబించే ఎడ్యుకేషన్ ఎక్స్‌పోలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే.. రైతులతో ముఖాముఖి

కొట్టుకుపోయేదని ఆయన పేర్కొన్నారు.తుపాను, వరద విపత్తుల నిర్వహణపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.చరిత్రలోనే తొలిసారిగా వెనువెంటనే (బ్యాక్ టు బ్యాక్) రెండు తుపాన్లు రావడం తీవ్ర ఆందోళన కలిగించిందని సీఎం చెప్పారు. 'అర్నాబ్', 'మురసు' తుపాన్ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల చేతికొచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న పకడ్బందీ ముందస్తు జాగ్రత్తల వల్లే ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని చంద్రబాబు స్పష్టం చేశారు. అయితే ఎంతటి సాంకేతికత అందుబాటులో ఉన్నా, ముందస్తు ప్రణాళికలు వేసుకున్నా ప్రకృతి విలయాన్ని మాత్రం పూర్తిగా ఎదుర్కోలేకపోయామని ఆయన వ్యాఖ్యానించారు. నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం బాపట్ల జిల్లాకు చేరుకున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన, మార్గమధ్యంలో ఏరియల్ సర్వే ద్వారా తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను మరోసారి పరిశీలించారు. అనంతరం సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అయ్యారు.ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో బాపట్ల మండలం జిల్లెలమూడి వంతెన వద్దకు బయలుదేరారు. అక్కడ తుపాను ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న డ్రెయిన్లను పరిశీలించి, వాటి పునరుద్ధరణ పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.అనంతరం ముఖ్యమంత్రి పత్తిపాడు నియోజకవర్గంలోని రేటూరు గ్రామానికి వెళతారు. ఆ గ్రామంలో తుపాను కారణంగా నీట మునిగిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. పంట నష్టపోయిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి భరోసా ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలను వేగవంతం చేయడంపై ఈ పర్యటనలో సీఎం దృష్టి సారించారు. ఇటీవల ఏపీపై వరుసగా రెండు తుపాన్లు విరుచుకుపడ్డాయి. ఈ తుపాన్లకు రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. రెండ్రోజుల క్రితం వచ్చిన మురసు తుపాను దెబ్బకు బాపట్ల జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆయా ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు నాయుడు ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం జిల్లెళ్లమూడి వంతెన వద్దకు రోడ్డుమార్గంలో చేరుకున్నారు. దెబ్బతిన్న డ్రెయిన్ల గురించి నీటి పారుదలశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రేటూరులో వరిపంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.అనంతరం సీఎం మాట్లాడుతూ.. పంట చేతికి వచ్చే సమయానికి ఈ తుపాన్లతో నష్టం రావడం బాధాకరమన్నారు. తుపాన్ల కారణంగా శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకూ పంటలు దెబ్బతిన్నాయని, వరుసగా రెండు తుపాన్లు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కరవు పరిస్థితుల్లోనూ పంటలకు నీళ్లు ఇవ్వగా.. ఇలా తుపాన్లతో నష్టం రావడం రైతులకు కడుపుకోత మిగిల్చిందన్నారు. పంటల బీమాపై రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు బీమాపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. అటు ఎల్ నినో, ఇటు 2 తుపాన్లతో కష్టాల్లో ఉన్న రైతుల్ని బీమా ఆదుకుంటుందన్నారు. తుపాన్ల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వీలైనంత త్వరగా మరమ్మతులు చేయిస్తామన్నారు. ప్రభుత్వ ముందస్తు జాగ్రత్తలతో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించగలిగామన్నారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలతో మాట్లాడి విద్యుత్ పునరుద్ధరణ చేపట్టామని తెలిపారు. తుపాన్ల నష్టంపై ప్రధాని మోదీ కూడా ఆరా తీశారని, ఎలాంటి సహాయం చేసేందుకైనా కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెట్టుబడులపై చర్చించి, కీలక విషయాలు వెల్లడించారు. గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కార్యరూపం దాల్చి ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అమరావతిలో జరిగిన 22వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలపై చర్చించారు. మొత్తం 714 ఒప్పందాల్లో 519 ప్రాజెక్టులకు సంబంధించి కార్యచరణ ఇప్పటికే ప్రారంభించినట్టు అధికారులకు సీఎంకు తెలిపారు. విశాఖలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసే క్రమంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. లాజిస్టిక్ హబ్‌లో భాగంగా పోర్టులు, విమానాశ్రయాలతో పాటు ఈస్ట్ వెస్ట్ కనెక్టివిటిని మెరుగుపర్చాలని, సెమీ కండక్టర్ తయారీ యూనిట్లతో కూడిన సమగ్ర ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు నారాలోకేష్, తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ సమావేశానికి వర్చువల్ గా హాజరయ్యారుతుఫాన్ బాధితులకు అండగా ఉంటామని, అధైర్యపడవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారు. బాపట్ల జిల్లాలోని మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఈరోజు (శుక్రవారం) సీఎం పర్యటించారు. బాపట్ల జిల్లాలోని జిల్లెళమూడిలో నీట మునిగిన వరి పంటను ముఖ్యమంత్రి పరిశీలించారు. నీట మునిగి పంట నష్టపోయిన రైతులతో సీఎం మాట్లాడి ధైర్యం చెప్పారు. పంటలపై అన్నదాతలు ఎంతమేర పెట్టుబడులు పెట్టారని అడిగి తెలుసుకున్నారు.కరవు పరిస్థితుల్లో కూడా కూటమి ప్రభుత్వం నీరు ఇచ్చి పంటలను ఆదుకుందని ముఖ్యమంత్రికి రైతులు తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ దెబ్బ తీసిందంటూ ఆవేదనతో సీఎంకు పరిస్థితిని రైతన్నలు వివరించారు. పంటల బీమా చేయించుకున్నారా అని అన్నదాతలను ముఖ్యమంత్రి అడిగారు.

గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరం చేయండి

ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ ద్వారా బోటు ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. బోటు ప్రమాదానికి గురైన సమయంలో 9 మంది మత్స్యకారులు అందులో ఉండగా, ఇప్పటి వరకు ఏడు మృతదేహాలు లభ్యమయ్యాయని, మరో ఇద్దరి ఆచూకీ లభించలేదని కలెక్టర్ వివరించారు. గల్లంతైన వారి కోసం కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకార బృందాల సమన్వయంతో గాలింపు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. మృతదేహ

అనంతపురం అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి.. అవినీతి, వివాదాలకు దూరంగా ఉండాలి

- ప్రజల నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకోండి
- డివిజన్ స్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావాలి
- అవినీతి వ్యవహారాలు, వివాదాలకు దూరంగా ఉండండి
- పదవులంటే అలంకారం కాదు.. సేవ చేసే అవకాశం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచన

అనంతపురం, నవంబర్ 06 దరువు న్యూస్ న్యూస్ : అనంతపురం నగర అభివృద్ధ్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన రమేష్‌గౌడ్‌తో పాటు కార్పొరేటర్లుగా గెలిచిన, ఓడిపోయిన అభ్యర్థులు, స్థానిక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంతి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం వెనుక ప్రతి ఒక్కరి కష్టం ఉందన్నారు. అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసినా భయపడలేదన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కొన్ని డివిజన్లలో కార్పొరేటర్ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని



తెలిపారు. ఓటమికి ఎవరూ చింతించాల్సిన అవసరం లేదని, మనమంతా బలంగా నిలబడడం వల్లే మేయర్ స్థానాన్ని గెలుచుకోగలిగామని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారంతా ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. అవినీతికి తావులేకుండా అనంతపురం నగరాన్ని ప్రశాంతంగా ఉంచడమే మన ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలు ఎక్కువయ్యాయన్నారు. ప్రజలు అన్నింటినీ గమనించే వైసీపీకి పట్టం కట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని



సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికి రాదని, వచ్చిన అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేయర్, కార్పొరేటర్ పదవులు అంటే అధికారం చలాయించడానికి కాదని, ప్రజలకు సేవ చేసే అవకాశాలు అని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వీలైంత వరకు డివిజన్ స్థాయిలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మేయర్‌గా గెలిచిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసి అనంతపురం నగరాన్ని సుందరమైన, స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుదామన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలిపారు. తనను మేయర్‌గా గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

అనంతపురం నవంబర్ 06 దరువు న్యూస్ న్యూస్ : శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం, శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైనదని శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరమునకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏజీఎం సుబ్బారెడ్డి గారు మరియు శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ డీన్ ప్రసాద్ కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనంతపురం నగరం నందు ఉన్న శ్రీనిత వాలంటరీ బ్లడ్ సెంటర్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరమును నిర్వహించామని, ఈ రక్తదాన శిబిరంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన ఉద్యోగులు మరియు శ్రేయోభిలాషులు దాదాపు 52 మంది ఈ శిబిరంలో పాల్గొని రక్తం దానం చేసి ప్రాణదాతలుగా నిలిచారని కొనియాడారు. మంచికి, మానవత్వానికి మరియు సమాజ సేవకు ప్రతిరూపముగా నిలిచే శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ ఝాన్సీ జన్మ దినం రోజున రక్తదాన శిబిరమును నిర్వహించడం పరిపాటి అని అన్నారు. అనంతరం శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ డీన్ ప్రసాద్





కలిసి రక్తదానం చేసిన దాతలకు పండ్లు, బిస్కెట్లు మరియు ఫ్రూటీ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్లు, డీన్లు, కాలేజీకి చెందిన ఫ్యాకల్టీ, ఉ



పాధ్యాయులు, ఏపోలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక

జిల్లా జట్లలో స్థానం సంపాదించిన నలుగురు క్రీడాకారులు

ధర్మవరం, దరువు న్యూస్: రాష్ట్రస్థాయి 70వ స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్-19 బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా బాలబాలికల జట్లలో ధర్మవరం పట్టణానికి చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు.లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల విభాగంలో యశస్విని, వైష్ణవి, బాలుర విభాగంలో లక్ష్మీనరసింహ, అశోక్ పాల్గొననున్నారు. అక్టోబర్ 30న అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి వీరు జిల్లా జట్లకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి చెందిన నలుగురు క్రీడాకారులు జిల్లా జట్లకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. క్రీడాకారుల ఎంపిక పట్ల ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ధర్మవరం పట్టణానికి మంచి పేరు



ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

బెంగళూరు దరువు న్యూస్: రాప్తాడు జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న బాలికపై జరిగిన దాడి ఘటన అత్యంత బాధాకరమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను ఆమె పరామర్శించి, వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలికకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలికకు నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతమైందని, ప్రస్తుతం ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని వైద్యులు తెలిపినట్లు వెల్లడించారు. చిన్నారి త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, బాలిక ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యులతో మాట్లాడి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. బాలికను



అనంతపురం నుంచి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి గ్రీన్ ఛానల్ ద్వారా తరలించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని చెపా-ర్రు.ప్రభుత్వ అధికారులు, ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున డాక్టర్ గంగాధర్ రెడ్డి వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వివరించారు.బాలిక కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు తమకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారని మంత్రి పేర్కొన్నారు.మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడితే ప్రభుత్వం ఉపేక్షించబోదని, నిందితులపై కఠిన చర్యలు తప్పవని సవిత హెచ్చరించారు.



ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, యువత భవిష్యత్తును నాశనం చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ ఘటనలో నిందితుడు హేమంత్ పరారీలో ఉన్నప్పటికీ ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి అరెస్టు చేసినట్లు మంత్రి వెల్లడించారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.

కేజీబీవీలో మానసిక ఆరోగ్యం, కెరీర్



అవగాహన కార్యక్రమం

అనంతపురం, నవంబర్06,: విద్యార్థినుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు,భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సరైన కెరీర్‌ను ఎంచుకునేలా ప్రోత్సహించేందుకు బత్తలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో మానసిక ఆరోగ్యం, కెరీర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి ఎమ్ యూ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రేంద్ర కుమార్, అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ లక్ష్మీపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరిస్తూ, చదువుతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం విద్యార్థినులకు ఒత్తిడిని సమర్థవంతంగా ఎదు-ర్కోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, సమస్యలను ధైర్యంగా అధిగమించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే తమలోని ఆసక్తి, ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి భవిష్యత్తులో సరైన కెరీర్‌ను ఎంచుకోవాలని సూచించారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత సా-యికి చేరుకోవచ్చని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్. గంగాధర్ నాయక్, గుర్రంపాటి నిరోషా, మల్లెల ఎవెలిన్ పాల్గొని వివిధ అంశాలపై విద్యార్థినులకు విలువైన సూచనలు,సలహాలు అందించారు. కేజీబీవీ సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొని సహకరించారు. విద్యార్థినులలో మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసం, ఆత్మస్థైర్యం పెంపొందించడంతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

చెక్కభజన కళాకారులకు గుర్తింపు కార్డులు, పక్కా ఇళ్లు నిర్మించి కళాకారుల కాలనీ ఏర్పాటు చేయాలి రాయలసీమ చెక్కభజన వృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా



తిరుమలయ్య డిమాండ్

తాడిపత్రి నవంబర్ 06: తరతరాలుగా కొనసాగుతున్న ప్రాచీన జానపద కళ అయిన చెక్కభజన నేడు ఆదరణ కోల్పోయి అంతరించిపోయే స్థితికి చేరుకుంటోందని రాయలసీమ చెక్కభజన వృత్తి కళాకారుల సంఘం కడప జిల్లా అధ్యక్షుడు చల్లా తిరుమలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కళనే నమ్ముకుని జీవిస్తున్న గురువులు, కళాకారులకు సరైన జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చిన్నతనంలో ఆటవిడుపుగా నేర్చుకున్న చెక్కభజన నేడు తమకు జీవనాధారంగా మారిందని, అయితే గ్రామాల్లో ఈ కళను ఆదరించే వారు కరువవడంతో కళాకారులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నా, రాజకీయ నాయకులు మారుతున్నా చెక్కభజన కళాకారులను అవసరాలకు ఉపయోగించుకుని వదిలేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చెక్కభజన కళను వృత్తి కళగా గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన కళాకారులకు పింఛన్లు అందించాలని, ప్రతి కళాకారుడికి పక్కా ఇల్లు నిర్మించి కళాకారుల కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయాల్లో చెక్కభజన కళకు ప్రాధాన్యత కల్పించి, అర్హులైన కళాకారులకు అధ్యాపకులుగా అవకాశాలు కల్పించడం ద్వారా జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సెల్‌ఫోన్లు, టెలివిజన్ల ప్రభావంతో సంప్రదాయ జానపద కళలకు ఆదరణ తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నవంబర్ 8వ తేదీన కడప జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న చెక్కభజన కళాకారుల ఆత్మీయ సమ్మేళనానికి నాలుగు జిల్లాల కళాకారులు హాజరై తమ మద్దతు తెలియజేయాలని

రేణుక యల్లమ్మ దేవాలయంలో

మేయర్ రమేష్ గౌడ్ ప్రత్యేక పూజలు





అనంతపురం, నవంబర్ 06, దరువు న్యూస్ :

అనంతపురం నగర శివారులోని రాయల్ నగర్‌లో ఉన్న శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయాన్ని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ చిట్లూరు రమేష్ గౌడ్ సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి నగర ప్రజల సంక్షేమం, తన పాలనా బాధ్యతల కోసం దైవాన్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించి మేయర్ రమేష్ గౌడ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో నగరంలో అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేసేందుకు సంకల్పించానని ఆయన తెలిపారు. ఆలయ దర్శనం అనంతరం మేయర్ రమేష్ గౌడ్ ఈడిగ గౌడ సంఘం నాయకులు, సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, స్థానిక సమస్యలు, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గౌడ సంఘం నాయకులు మేయర్‌గా రమేష్ గౌడ్ విజయానికి అభినందనలు తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

- ప్రజల నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకోండి
- డివిజన్ స్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావాలి
- అవినీతి వ్యవహారాలు, వివాదాలకు దూరంగా ఉండండి
- పదవులంటే అలంకారం కాదు.. సేవ చేసే అవకాశం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచన



అనంతపురం, నవంబర్ 06, దరువు న్యూస్ :

అనంతపురం నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన రమేష్‌గౌడ్‌తోపాటు కార్పొరేటర్లుగా గెలిచిన, ఓడిపోయిన అభ్యర్థులు, స్థానిక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం వెనుక ప్రతి ఒక్కరి కష్టం ఉందన్నారు. అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసినా భయపడలేదన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కొన్ని డివిజన్లలో కార్పొరేటర్ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. ఓటమికి ఎవరూ చింతించాల్సిన అవసరం లేదని, మనమంతా బలంగా నిలబడడం వల్లే మేయర్ స్థానాన్ని గెలుచుకోగలిగామని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారంతా ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. అవినీతికి తావులేకుండా అనంతపురం నగరాన్ని ప్రశాంతంగా ఉంచడమే మన ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలు ఎక్కువయ్యాయన్నారు. ప్రజలు అన్నింటినీ గమనించే వైసీపీకి పట్టం కట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికీ రాదని, వచ్చిన అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేయర్, కార్పొరేటర్ పదవులు అంటే అధికారం చలాయించడానికి కాదని, ప్రజలకు సేవ చేసే అవకాశాలు అని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వీలైంత వరకు డివిజన్ స్థాయిలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మేయర్‌గా గెలిచిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసి అనంతపురం నగరాన్ని సుందరమైన, స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుదామన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలిపారు. తనను మేయర్‌గా గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

కూటమి నేతలకు చెంప పెట్టులా కార్పొరేషన్ ఫలితాలు

అనంత హయాంలో జరిగిన నగర అభిరుద్ధికి ప్రజలు గుర్తించారు : మాజీ మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, నవంబర్ 06, దరువు న్యూస్ :



కూటమి నేతలకు చెంప పెట్టులా కార్పొరేషన్ ఫలితాలు నిలిచాయని మాజీ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మాజీ మేయర్ మహమ్మద్ వసీం వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్‌తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ.. గత ఎమ్మెల్యే ఎన్నికలలో ఒక మంచి నాయకునికి ఓటు వేయలేదు అన్న భావన ప్రజలలో ఉండేదని దానిని సరిదిద్దుకునే ఉద్దేశ్యంతో కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి ఆదరించారన్నారు. నగర ప్రజలు నాడు ఐదేళ్ళ వైసీపీ పాలనలో అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో నగరంలో జరిగిన అభిరుద్ధి, సంక్షేమ పాలన, నగరంలో ప్రశాంతత చూశారన్నారు.అయితే కూటమి రెండున్నరేళ్ల పాలనలో నగర అభిరుద్ధి, ప్రజా సంక్షేమం విస్మరించి దాడులు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు, డబుల్ రిజిస్ట్రేషన్ లు పెరిగి పోయి ప్రజల ఆస్తులకు రక్షణ లేక నగర ప్రశాంతత దెబ్బతిందన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తోపాటు కూటమి నేతల దౌర్జన్యాలకు విసిగిపోయిన ప్రజలు కూటమికి చెంపపెట్టులా ఎన్నికల ఫలితాలతో బుద్ధి చెప్పారన్నారు. అంతేకాకుండా గతంలో నగరంలో ఏ ఎన్నిక జరిగినా ప్రశాంత వాతావరణంలో జరిగేవని, అయితే గతంలో ఎన్నడూ లేని రీతిలో మొన్నటి కార్పొరేషన్ ఎన్నికలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థులపై దాడులు, రిగ్గింగ్, సైక్లింగ్, బూత్ క్యాప్చర్ చేసి నగరంలో భయానక వాతావరణం సృష్టించారని ఆయన మండిపడ్డారు. స్వయంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ కండువాతో పోలింగ్ బూత్ లలోకి వెళ్లారని ఇదేనా ప్రజాస్వామ్యం అంటే అని ప్రశ్నించారు. అలాగే బిజెపి నేతలు కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రులు, సినీ నటులు సైతం ప్రచారం చేశారన్నారు. కూటమి నేతలు ఎన్నికల్లో ఎన్ని దౌర్జన్యాలు చేసినా,ప్రజలను మభ్యపెట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని కుట్రలు చేసినా మా నాయకులు అనంత వెంకటరామిరెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చి, కూటమి నేతల దౌర్జన్యాలను అడ్డుకుని ముందుండి నడిపించి మేయర్‌గా రమేష్ గౌడ్ తోపాటు 21 మందిని కార్పొరేటర్ లుగా గెలిపించుకున్నారన్నారు. పార్టీబ్ శ్రేణులు కూడా ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా ముందుండి నడిపించి అభ్యర్థులను గెలిపించడంలో కీలకంగా పని చేశారని కొనియాడారు. గతంలో టీడీపీ హయాంలో కార్పొరేషన్‌లో 3 గ్రూపులుగా ప్రజాప్రతినిధులు విడిపోయి అభిరుద్ధిని విస్మరిస్తే వైసీపీ హయాంలో కలసి పని చేసి మచ్చ లేకుండా పాలన అందించామని పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా దగ్గుపాటి ప్రసాద్ ఎన్నికైనాక తొలి సమావేశంలోనే మాపై నిరాధార ఆరోపణలు చేశారని, రెండున్నరేళ్లు గడుస్తున్నా ఒక్కటి కూడా నిరూపించలేక పోయారన్నారు. తమ పాలక వర్గం హయాంలో ప్రారంభించి ప్రస్తుతం ఆగిపోయిన పనులు నూతన మేయర్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్లి మునుపటి వేగవంతమైన నగర అభిరుద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నూతన మేయర్ రమేష్ గౌడ్ తోపాటు 21 మంది వైసీపీ కార్పొరేటర్ లకు ఆయన అభినందనలు తెలుపుతూ, పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిన పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైపుల్లా బేగ్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ చేపట్టిన సేవ్ అనంతపురం నినాదాన్ని నగర ప్రజలు ఆదరించారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దగ్గరుండి ఎన్నికల్లో దౌర్జన్యాలు, దొంగ ఓట్లు, సైక్లింగ్ లను ప్రోత్సహించడం సిగ్గుచేటు అని, కూటమి తరపున గెలిచిన అభ్యర్థులు కూడా ఎలా గెలిచామో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నగర అభిరుద్ధి సాధ్యమవుతుందన్నారు. నిన్నటి ఎన్నికల్లో మేము దెబ్బతిని ఉండొచ్చని మాకంటూ ఒక రోజు వచ్చినప్పుడు అందరి లెక్క తెలుస్తామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు అనీల్ కుమార్ రెడ్డి, షేక్ ఖాజా, బలరాం, జ్ఞానేశ్వర్, మాజీ కార్పొరేటర్లు ఇషాక్, కమల్ భూషణ్, రహంతుల్లా, నాయకులు కుళ్ళాయి స్వామి, అబ్బాస్, రియాజ్, కాకర్ల శీనా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కురువ భాస్కర్ పరామర్శించిన జిల్లా అధ్యక్షులు అనంత, మేయర్ రమేష్ గౌడ్



అనంతపురం, నవంబర్ 06, దరువు న్యూస్ :

అనంతపురం నగరంలోని 8వ డివిజన్‌లో టీడీపీ గుండాల దాడిలో గాయపడిన వైఎస్ఆర్సీపి కార్యకర్త కురువ భాస్కర్‌ను వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి, అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ చిట్లూరు రమేష్ గౌడ్ తదితర వైసీపీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు గాయపడిన కార్యకర్త ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. భాస్కర్‌కు అవసరమైన వైద్య సహాయం అందించాలని, పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ దురహంకారంతో పార్టీ కార్యకర్తలపై దాడులు జరగకూడదని తీవ్రంగా ఖండించారు. మేయర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల వాతావరణంలో కూడా ప్రజల భద్రతకు రక్షణ కరువైందని, కార్యకర్తల పట్ల అహంకారంతో వ్యవహరించే శక్తులను చట్టపరంగా శిక్షించాలని తెలిపారు. గాయపడిన కురువ భాస్కర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ, పార్టీ కార్యకర్తలందరికీ ఆదర్శంగా నిలబడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం



అనంతపురం, నవంబర్ 06, దరువు న్యూస్ :

స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ రూన్సీ లక్ష్మీబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని శ్రీచైతన్య విద్యా సంస్థల అనంతపురం, సత్యసాయి జిల్లాల ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఏజీఎం సుబ్బారెడ్డి, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ డీన్ ప్రసాద్ కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఉన్న శ్రీనిత వాలంటరీ బ్లడ్ సెంటర్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని, ఈ రక్తదాన శిబిరంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన ఉద్యోగులు, శ్రేయోభిలాషులు దాదాపు 52 మంది ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారని కొనియాడారు. మంచికి, మానవత్వానికి, సమాజ సేవకు ప్రతిరూపంగా నిలిచే శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ రూన్సీ జన్మదినం రోజున రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం పరిపాటి అని అన్నారు. అనంతరం శ్రీచైతన్య జూనియర్ కాలేజ్ డీన్ ప్రసాద్‌తో కలిసి రక్తదానం చేసిన దాతలకు పండ్లు, బిస్కెట్లు, ఫ్రూటీ అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్లు, డీన్లు, కాలేజీకి చెందిన ఫ్యాకల్టీ, ఉపాధ్యాయులు, ఏవోలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఒక్క మేయర్ గెలిచినందుకే ఇంత అరాచకమా..?

- వైసీపీ నాయకుల దాడిపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం
- మహిళలు, మైనర్ బాలికపై కూడా దాడి చేశారు
- ఈ విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్న టీడీపీ నేతులు



అనంతపురం, నవంబర్ 06, దరువు న్యూస్ :

రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కేవలం అనంతపురం మేయర్ స్థానాన్ని గెలుచుకున్న వైసిపి నాయకులు.. అదేరోజు రాత్రి ఇష్టానుసారంగా దాడులకు పాల్పడ్డారని తెలుగు దేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నేతల దాడిలో గాయపడ్డ వారిని అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో టిడిపి నేతలు పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నాయకులు గెలవగానే మూడవ డివిజన్‌కి చెందిన టిడిపి అభ్యర్థిని రాధాతోపాటు ఆమె భర్తపై ఇష్టానుసారంగా దాడులు చేశారన్నారు. 37వ డివిజన్లో మహిళలపై దాడికి పాల్పడ్డారన్నారు. కేవలం ఒక వ్యక్తి తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తున్నారన్న కారణంతో ఆయన కుమార్తె, 16 ఏళ్ల మైనర్ బాలికపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇష్టానుసారంగా కాళ్లతో తంతూ కర్రలతో దాడులు చేశారన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఇలాంటి దాడులు చేస్తారా అని వారు నిలదీశారు. రమేష్ గౌడ్ ఇక మేయర్‌గా ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ద్వారా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని కచ్చితంగా వీరికి బుద్ధి చెప్పి తీరుతామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు ఎంత మాత్రం సరికావన్నారు. వైసీపీ నాయకులు ఒక్కచోట గెలిస్తే ఇంత అరాచకం ఉంటే.. ఇక రాష్ట్రమంతా గెలిస్తే పరిస్థితి ఏంటో ప్రజలు ఊహించుకోవాలన్నారు. అనంతపురం గడ్డ అనంత అడ్డా అంటూ వైసీపీ నాయకులు పెట్రేగిపోతున్నారని.. ఇది ఎవరి అడ్డా కాదని ప్రజలందరూ నివసించే ప్రాంతమని స్పష్టం చేశారు. వైసిపి నాయ కులు చేసిన ఈ దాడులకు ప్రజాస్వామ్యబద్ధంగా తాము కూడా బుద్ధి చెబుతామని టిడిపి నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సరిపుటి రమణ, ప్రసన్న లక్ష్మి, పరిమి రాజారావు, జయమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డిష్ నాగరాజు, లక్ష్మీనాయుడమ్మ, మోహన్ కుమార్, రామకృష్ణ, కృష్ణం రఘు, చంద్రకళ, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలి : ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి

ఎంపీటీసీ, జడ్పీటీసీ కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

ధర్మవరం, నవంబర్ 6, దరువు న్యూస్ :

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా), ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి సిబ్బందికి అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి, డీడీఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేశులు మాట్లాడుతూ.. గురువారం జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను సజావుగా నిర్వహించామని, అదే విధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు వివరించారు.ప్రతి మండలానికి ఆరు టేబుళ్ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం 80 మంది కౌంటింగ్ సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శిక్షణలో భాగంగా సిబ్బందికి ప్రయోగాత్మకంగా ఓట్ల లెక్కింపు విధానాన్ని వివరించి, ఏ విధంగా కౌంటింగ్ నిర్వహించాలనే అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఎన్నికల ఫలితాల వివరాలను వెల్లడిస్తామని, ఈ కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు నలుగురు రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు) అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అలాగే అన్ని మండలాలకు కౌంటింగ్‌కు సంబంధించిన అవసరమైన మెటీరియల్‌ను అందజేసినట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ దేవరాజ్, ఎంఈఓ గోపాల్ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.